ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేది: 22.05.2026 సమయం: 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధానమంత్రి నరేంద్రమోదీ రేపు ఉదయం 19వ రోజ్‌గార్ మేళాలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా 51 వేలకు పైగా నియామక పత్రాలను పంపిణీ చేయనున్నారు.

2. హైదరాబాద్ లోని నిమ్స్ ఆసుపత్రి కిడ్నీ ట్రాన్స్ ప్లాంట్ విభాగం దేశంలోనే అరుదైన మైలురాయిని చేరుకోవడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందనలు తెలిపారు.

3. తెలంగాణను 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చడమే తమ లక్ష్యమని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.

4. ఐపీఎల్ క్రికెట్ పోటీల్లో భాగంగా ఈ రాత్రి ఉప్పల్ క్రికెట్ స్టేడియంలో సన్‌రైజర్స్ హైదరాబాద్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తలపడనున్నాయి.

**రోజ్‌గార్ మేళా**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ రేపు ఉదయం 19వ రోజ్‌గార్ మేళాలో వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా వివిధ ప్రభుత్వ శాఖలు, సంస్థలలో కొత్తగా నియమితులైన యువతకు 51 వేలకు పైగా నియామక పత్రాలను పంపిణీ చేయనున్నారు. 19వ రోజ్‌గార్ మేళా దేశ వ్యాప్తంగా 47 ప్రదేశాలలో జరగనుంది. దేశంలోని అన్ని ప్రాంతాల నుండి ఎంపికైన ఈ కొత్త అభ్యర్థులు, రైల్వే, హోం వ్యవహారాలు, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ , ఆర్థిక సేవల విభాగం, ఉన్నత

విద్యా విభాగం వంటి భారత ప్రభుత్వంలోని వివిధ మంత్రిత్వ శాఖలు , విభాగాలలో చేరనున్నారు.

ఎన్ఎస్డీ

**నిమ్స్ ఆసుపత్రి**

హైదరాబాద్ లోని నిమ్స్ ఆసుపత్రి కిడ్నీ ట్రాన్స్ ప్లాంట్ విభాగం దేశంలోనే అరుదైన మైలురాయిని చేరుకో వడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆసుపత్రి వైద్య సిబ్బందికి అభినందనలు తెలిపారు. నిమ్స్ యూరాలజీ విభాగం ఇప్పటి వరకు 2 వేల కిడ్నీ మార్పిడులను విజయవంతంగా పూర్తి చేసి , దక్షిణ భారతదేశంలోనే నెంబర్ వన్ స్థానం లో నిలిచింది. దేశ వ్యాప్తంగా గుజరాత్, లూథియానా తర్వాత నిమ్స్ మూడో స్థానంలో నిలిచింది.

ప్రెస్ నోట్

**భట్టి విక్రమార్క**

తెలంగాణను 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చడమే లక్ష్యమని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. ఈరోజు జరిగిన 49వ రాష్ట్రస్థాయి బ్యాంకర్ల సమావేశంలో మరో మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ... ప్రస్తుతం రాష్ట్ర వృద్ధి రేటు 10.7 శాతంగా, తలసరి ఆదాయం 4.18 లక్షలతో దేశంలోనే అగ్రగామిగా ఉన్నామని పేర్కొన్నారు.

ప్రెస్ నోట్

**శ్రీధర్ బాబు**

తెలంగాణను డిజిటల్ ట్రాన్స్ ఫర్మేషన్ లో దేశానికే రోల్ మోడల్‌గా నిలబెట్టడమే ప్రభుత్వ లక్ష్యమని ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. హైదరాబాద్‌లో జరిగిన స దస్సులో మంత్రి మాట్లాడుతూ... పారదర్శక పౌర సేవల కోసం సమగ్ర రోడ్‌మ్యాప్‌ను సిద్ధం చేస్తున్నట్లు

ప్రకటించారు. 2047 నాటికి దేశ జీడీపీలో తెలంగాణ వాటాను 10 శాతానికి చేర్చడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు.

ప్రెస్ నోట్

**సీతక్క**

తెలంగాణ ప్రభుత్వం డయాలసిస్ పేషెంట్ల సంక్షేమానికి , ఆరోగ్య భద్రతకు పెద్దపీట వేస్తోందని పంచాయతీరాజ్ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క తెలిపారు. తీవ్ర అనారోగ్యం , ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న కిడ్నీ బాధితులను మానవీయ కోణంలో ఆదుకునేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో 4 వేల 710 మందికి చేయూత పెన్షన్లు అందిస్తుండగా, తాజాగా మరో 2 వేల 356 మంది డయాలసిస్ బాధితులకు కొత్త పెన్షన్లను మంజూరు చేస్తూ మంత్రి సంతకం చేశారు.

ప్రెస్ నోట్

**జూపల్లి**

ప్రజా పాలనతో నాగర్‌కర్నూల్ జిల్లాను రాష్ట్రానికే ఆదర్శంగా నిలపాలని ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పిలుపునిచ్చారు. నాగర్‌కర్నూల్‌లో జరిగిన 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక' సమావేశంలో మంత్రి మాట్లాడుతూ.. . గత ప్రభుత్వ విధానాల వల్ల 8 లక్షల కోట్ల రూపాయల అప్పులు ఉన్నప్పటికీ, తమ ప్రభుత్వం హామీల అమలులో వెనుకడుగు వేయడం లేదన్నారు.

పిటిసి, నాగర్ కర్నూల్

**దామోదర్ రాజనర్సింహ**

సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వ పాలన సాగుతోందని వైద్య , ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక సంగారెడ్డి జిల్లా

స్థాయి కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ… కాంగ్రెస్ ప్రజా పాలనలో విద్య, వైద్య రంగాలకు ఎంతో ప్రాధాన్యం కల్పించామన్నారు.

పిటిసి, సంగారెడ్డి

**ఐపీఎల్**

ఐపీఎల్ క్రికెట్ పోటీల్లో భాగంగా ఈరోజు రాత్రి ఉప్పల్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో సన్‌రైజర్స్ హైదరాబాద్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్ల మధ్య కీలక మ్యాచ్ జరుగుతుంది. ఈ నేపథ్యంలో శాంతిభద్రతలు, ట్రాఫిక్ నియంత్రణ కోసం పోలీసులు, క్రీడా అధికారులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు.

డెస్క్

**సీతక్క - బైట్**

ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ములుగులో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి సమావేశంలో మంత్రి సీతక్క ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి 14 మందికి ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను , 140 మందికి కళ్యాణ లక్ష్మి , షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ…

బైట్ … సీతక్క

పిటిసి, ములుగు

**అడ్లూరి లక్ష్మణ్**

బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు తారక రామారావు వ్యాఖ్యలపై సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తీవ్రంగా స్పందించారు. జగిత్యాలలో మంత్రి మాట్లాడుతూ… కుటుంబ సమస్యల వల్లే కేటీఆర్ అసహనంతో మాట్లాడుతున్నారని విమర్శించారు.

బైట్ … అడ్లూరి లక్ష్మణ్

పిటిసి, జగిత్యాల

**వాకిటి శ్రీహరి**

పేద ప్రజల సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని క్రీడలు, పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి స్పష్టం చేశారు. నారాయణపేట జిల్లా లో నిర్వహించిన " ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక " కార్యక్రమానికి మంత్రి హాజరై మాట్లాడుతూ... వలసల జిల్లాగా పేరున్న నారాయణపేటను సస్యశ్యామలం చేయాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 5 వేల కోట్ల వ్యయంతో మక్తల్–నారాయణపేట–కొడంగల్ ఎత్తిపోతల పథకానికి శ్రీకారం చుట్టారని తెలిపారు.

పిటిసి, మహబూబ్ నగర్

**ఆది శ్రీనివాస్**

అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం పథకాలను అమలు చేస్తోందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. సిరిసిల్లలో నిర్వహించిన 'ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక' లో ఆయన మాట్లాడుతూ...

బైట్ ... శ్రీనివాస్

పిటిసి, రాజన్న సిరిసిల్ల

**విత్తన వారోత్సవాలు ప్రారంభం**

ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో రేపటి నుండి ఈనెల 30 వరకు 'విత్తన వారోత్సవాలు' ప్రారంభం కానున్నాయి. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభిస్తారు. వర్సిటీ శాస్త్రవేత్తల పర్యవేక్షణలో ఉత్పత్తి చేసిన సుమారు 1,230 టన్నుల నాణ్యమైన మూల విత్తనాలను రాష్ట్రంలోని 27 విక్రయ కేంద్రాల ద్వారా రైతులకు అందుబాటులో ఉంచినట్లు విశ్వవిద్యాలయం ఉప కులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య తెలిపారు.

ప్రెస్ నోట్

**స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి**

రాష్ట్రంలోని అన్ని క్రీడా మైదానాలను ప్లాస్టిక్ రహితంగా మార్చడమే లక్ష్యంగా తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ పని చేస్తోందని ఆ సంస్థ చైర్మన్ శివసేన రెడ్డి తెలిపారు. 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక'లో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా "సర్వ్ అండ్ సపోర్ట్ - యూత్ ఫర్ క్లీన్ తెలంగాణ" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. 32 జిల్లాల్లోని ప్రధాన స్టేడియాల్లో క్రీడాకారులు, యువత, తల్లిదండ్రుల భాగస్వామ్యంతో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాలు విజయవంతంగా జరిగాయి.

ప్రెస్ నోట్